# శిల-లవశిల




క్లోక్ రూంలో సూట్ కేస్, యితర సరంజమా పడేసి రైలుస్టేషన్ నుంచి బయటపడేసరికి ఎనిమిదిన్నర అయింది.

## శ్రీవిరించి

నగరమంతా విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. ఉండి ఉండి, ఆరి ఆరి, వేలుగుతున్న దీపాలు రాత్రికి మరింత శోభ తీసుకు వస్తున్నాయి. ప్రబంధాలలో చదివే నగర వర్ణనలు కళ్లకు యెదురుగా కనిపిస్తున్న ఈ వైభవం ముందు అవలీలగా వేలవం అయిపోతాయి.

అనుకున్న పని ఒక రోజు ముందుగానే ముగియడంతో మనసంతా ఉత్సాహంతో ఉరుకులు వేస్తోంది. ఈ ప్రయాణంలో పూర్తి చేసిన లావాదేవీల వల్ల కంపెనీకి ఎంత తక్కువగా చూచుకున్నా ఒక లక్ష రూపాయలు లాభం మిగులుతుంది. ఈ లక్షలో ఒక పదిహేనువేలు తన శ్రమకు ఫలితంగా ప్రత్యేక బోనస్‌గా తనఎకౌంట్‌లోనే జమ అయిపోతుందని తెలిసినా, ఆ విషయం మనసుకు అంత ఆనందం కలిగించడం లేదు. కుటుంబ అవసరాలకు

తప్పనిసరి పై కర్చులకి యిలాంటి 'పది వేనువేలు' ఎన్ని పోగుచేస్తే సరిపోతుంది కనుక!

స్టేషన్ బయటకు నడ [illegible] టాక్సీ వాళ్లు [illegible] పడతారు ఏపని అవసరం వాళ్లది!

చేతులు ఊపుకుంటూ 'రికామీ'గా శీల దగ్గరకు వెళ్లడంలో ఒక రకమైన 'థ్రిల్' వుంది కాని అంతదూరం వెళ్లేముందు, టెలిఫోన్ చేసి ఆమె ఫ్రీగా వున్నదో లేదో కనుక్కోవడం మంచిది

నాలుగు అడుగులు వెనక్కు వేసి స్టేషన్ వరండాలో వున్న పి సి ఓ దగ్గరకు నడిచాడు. అదృష్టవశాత్తు అక్కడ జనం 'కిటకిట'లాడడం లేదు ఉన్న ఒకళ్లూ, యిద్దరూ కూడా ఎంతో సమయం తీసుకోకుండా 'బిజినెస్ లైక్'గానే ఉన్నందువల్ల, ముకుందానికి అయిదు నిమిషాలలోనే రిసీవర్ చేతికి వచ్చింది వెళ్లు యాంత్రికంగా శీల నెంబరు డయల్ చేశాయి

అమ్మయ్య, కాల్ వెడుతోంది ఒకటి రెండు మూడు శీల యింకా లైన్ లోకి రాలేదు ఇంట్లో లేకుండా యెట యినా వెళ్లిందా యేమిటి కొంపతీసి-నాలుగు అయిదు ఆరు ఏడు

ఏ 'బాత్‌రూం'లోనో వుంటే 'రింగ్' వినిపించడం కష్టం

అయినా, యీ సమయంలో రింగ్ ఆగిపోయింది రిసీవర్ చేతుల్లోనికి తీసుకున్న శబ్దం స్పష్టంగా వినిపిస్తోంది

'హలో శీల హియర్ '

'హలో అండ్ గుడ్ ఈవెనింగ్ మ్యాడమ్-'

'ఓ ముకుందంజీ! ఎప్పుడు రాక?'


'ఇప్పుడే వస్తున్నాను నేరుగా నీ దగ్గరకే వస్తున్నాను ఇంట్లో వున్నావో లేదో కనుక్కుందామని '

'ఇంట్లో వుండకుండా యేమయిపోతాను? అంత అనుమానమా మదిని?'

'అనుమానం కాదు, డియర్ పో నీలే మరో పది నిమిషాలలో నీ ముందు వాలుతున్నాను నీకేమయినా బజారు నుంచి తీసుకు రావాలా, రేపు బ్రేక్‌ఫాస్ట్ కోసరం?'

- 'ఏమీ అవసరం లేదు బ్రెడ్, బటర్, జాం అన్నీ వున్నాయి మీరు తక్షణం వచ్చెయ్యండి చాలు '

రిసీవర్ క్రెడిల్ చేసీ చేయబోతూ వుండగా మళ్లీ 'హలో' అని వినిపించింది



మైక్ టైసన్ - డగ్లస్ మధ్య పోటీ ప్రపంచ ధనవంతులైన ఫస్ట్ - సెకండ్ మధ్య బాక్సింగ్ పోటీ.

## క్రీడాకారులలో
# ఆదాయంలో కూడా ఫస్టే

ప్రపంచ క్రీడారంగములో అత్యధిక ఆదాయం పొందుచున్న క్రీడాకారుల జాబితా ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రకటించినది 'ఫర్ బెస్' పత్రిక సమాచారం ప్రకారం ఎక్కువ ఆదాయం లభించుచున్న వారిలో మొదటి మూడు స్థానములు 'బాక్సింగ్' యోధులకు దక్కినది

**ప్రథమ స్థానం:** ప్రపంచ హెవీ వెయిట్ బాక్సింగ్ మాజీ ఛాంపియన్ మైక్ టైసన్ సాధించాడు ఈవిటి అతని (వార్షిక) ఆదాయం 28 6 మిలియన్ డాలర్స్ అనగా 490 మిలియన్ల రూపాయలు

**ద్వితీయ స్థానం:** టైసన్‌పై విజయం పొందిన బాక్సింగ్ వీరుడు జేమ్స్ బస్టర్ డగ్లస్‌కు దక్కినది అతని వార్షిక ఆదాయం 26 మిలియనులు అంటే 442 మిలియన్ల రూపాయలు

**తృతీయ స్థానం:** మరొక అగ్రగామి 'బాక్సర్' షుగర్ రే లియోనర్డ్ పొందాడు ఇతని సంవత్సర ఆదాయం 13 మిలియన్లు అంటే 220 మిలియనుల రూపాయలు

ఫర్‌బెస్ మేగజైన్ అగస్టు 20 సంచికలో ప్రచురించిన వివరాల ప్రకారం ప్రపంచ అగ్రగామి ఆదాయం పొందుతున్న 30 మంది మొత్తం వార్షిక ఆదాయం 230 మిలియన్ డాలర్లు అంటే షుమారుగా 3930 మిలియన్ రూపాయలు ఇదంతా వారికి యిచ్చే జీతాలు, విజయాలకు పారితోషికం స్పాన్సర్‌షిప్ లావాదేవీలు, ప్రకటనల వలన వారికి లభించుచున్నది

అంతేగాక ఎక్కువ ఆదాయం పొందుచున్న క్రీడాకారులు అమెరికా వాసులు మరొక విశేషం అందరూ పురుషులే!

-ముకరమ్

ఆలస్యం చేయకుండా 'యేమిటి డియర్' అన్నాడు.

'మరిచేపోయాను-రేపు ఉదయం స్నానానికి షాంపూ లేదు. మీకు యిష్టం అయిన షాంపు తెచ్చుకోండి.ఇంకేం అక్కర్లేదు.'

'అలాగే డియర్'-హుషారుగా ఈల వేసుకుంటూ పి.సి.ఓ. నుంచి యివతల పడ్డాడు. రోడ్డుమీదకు వచ్చి రావడంతోటే, ఓ కాళీ టాక్సీ వచ్చి ముందు ఆగింది. క్షణం ఆలస్యం చేయకుండా అందులో దూకాడు.

టాక్సీ డ్రయివర్ మీటర్ 'స్టార్టింగ్ పాయింట్'కు తెచ్చాడు.. ముకుందం ముఖం వయిపు ప్రశ్నార్థకంగా చూచాడు.

'రాయపేట పోనీ-' లీల యింటి వరకూ ఎప్పుడూ టాక్సీలో వెళ్లడు ముకుందం. రాయపేట సర్కిల్‌లో దిగితే, ఆ రోడ్ మొదట్లోనే వున్న ఫ్యాన్సీదుకాణంలో షాంపూ బాటిల్స్ కొనుక్కుని అయిదు నిమిషాలు కాలినడక సాగిస్తే లీల వుండే 'ఫ్లాట్స్' వచ్చేస్తాయి. చుట్టుప్రక్కల వాళ్ల గమనం తన మీద పడకుండా మెలగాలంటే యిదే ఉత్తమమయిన మార్గం.

టాక్సీలో వెడుతూవుండగా, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర, మరో టాక్సీలో వున్న 'ఆసామీ' ముఖం కొట్టవచ్చినట్లు కనిపించింది. కళ్లువిప్పుకుని, ముఖమంతా కళ్లుచేసుకుని, ఆ అయిదారు క్షణాలు ఆ ముఖం వంకే తదేకంగా చూచాడు.

బాగా లేత ముఖం. ఇరవై సంవత్సరాల కంటే ఎక్కువ వుండదు వయసు.

అద్దం తనను తాను అద్దంలో చూచుకున్నట్లే వుంది.

ఇరవయి యేళ్ల కిందట తన 'ఫొటో'తో చూస్తే, ఆ ఫొటోలో వున్న మనిషే ఈ టాక్సీలో పోతున్న కుర్రాడు అంటారు ఎవరైనా, అవలీలగా- ఆ కుర్రవాడు యిటు వయిపు చూడడం లేదు. ట్రాఫిక్ సిగ్నల్స్ వంక చూస్తున్నాడు.

ముఖంలో యెటువంటి ఆదుర్దా, తొందరపాటు లేవు. సమస్యలతో నలిగిపోతున్నట్లు, పరిష్కారం దొరకక సతమతం అవుతున్నట్లు ఆ ముఖంలో ముడతలు లేవు.

లేతగా ఎన్నెల్లా, నవనీతం లాంటి ముఖం.

'పులిసాయ మోహన రూపాయ-

> ## 'మీర్' వ్యోమకేంద్రం ప్రయోగాలు
>
> మీర్ అంతరిక్ష కేంద్ర సార్వత్రిక వేదికకు క్రిష్టల్ మాడ్యూల్‌ను అనుసంధానించే కృషిని గెన్నడీ మనకోవ్, గెన్నడి స్త్రైకలోవ్‌లు కొనసాగిస్తున్నారు. ఈ వ్యోమగాములిద్దరూ 'మీర్' కేంద్ర నియంత్రణ, నిర్వహణలలో క్రిష్టల్ మాడ్యూల్ యంత్రాలను వినియోగిస్తారు. వ్యోమ వికిరణ రక్షణ ధర్మాల ప్రమాణాలను కొలిచే ప్రయోగాలను వీరిద్దరూ నిర్వహిస్తున్నారు. వివిధ నిర్మాణ పదార్థాల ధర్మాలపై అనియంత్రిత వ్యోమతల ప్రభావాన్ని అంచనా గట్టే ప్రయోగాలను కూడా వారు చేపట్టారు. మనకోవ్, స్త్రైకలోవ్‌లు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నారని వైద్య పరీక్షలు తెలిపాయి.

## లీల - అవలీల

అన్నట్లు మగవాళ్లకే ఆకర్షకంగా కనిపించే యువకుడి ముఖం.

ముకుందం ఆశ్చర్యంలో నుంచి తేరుకోకుండానే, ఆ టాక్సీ ముందుకు దూసుకు పోయింది. కుడి వయిపు తిరిగింది. తన టాక్సీ సూటిగా వెళ్లాలి. అందుచేత ఒకవేళ వెంబడిద్దామనుకున్నా కుదరదు.

ఇరవయి యేళ్ల కిందట 'ముకుందం' మరో టాక్సీలో ముందుకు దూసుకుపోయినాడు.

ఎవడు వాడు ? ముకుందానికి అంతరాంతరాల్లో అనిపించింది. తనకు కొడుకు వుంటే తప్పకుండా వాడు యిలాగే వుంటాడు. ఆ టాక్సీలో యింతకు ముందు వెళ్లినవాడు తనకు కొడుకేనా?

ఆలస్యంగా పెళ్లి చేసుకోబట్టి గాని, లేకపోతే తనకు అంత కొడుకు వుండడంలో యేమీ ఆశ్చర్యం లేదు.

ఉద్యోగాన్ని గురించి, కుటుంబంలో అందరికీ కావలసిన డబ్బు, దస్కం సంపాదించడంలో నిర్విరామంగా కృషిచేయడం వల్ల- పదేళ్ల కిందటి వరకూ పెళ్లిచేసుకునే తీరుబడి లేకుండా పోయింది.

చదువు అయిపోయి, మొదటి ఉద్యోగంలో చేరిన సంవత్సరమే పెళ్లిచేసుకున్నట్లయితే, యిప్పటికి అంత వయసు కొడుకో, కూతురో వుండడంలో యేమీ అసందర్భంలేదు. అతిసహజం!

అంతేకాదు, మనమళ్లు-మనమరాళ్లు వున్నా ఆశ్చర్యం లేదు. తన వయసు వాళ్లే 'కొలీగ్స్' చాలమంది యిప్పటికే 'తాతలు'గా తయారయారు, అతిమర్యాదగానా, మామూలుగా.

కనీసం లీలతో పరిచయం అయిన సంవత్సరంలోనే ఆమెను పెళ్లి చేసుకున్నట్లయితే...యీ వయసువాడు వుండేవాడు ఇప్పుడు. లీలతో పరిచయం అయితే పెరిగింది గాని అది పరిణయంగా పరిణామం చెందలేదు. చెందలేదంటే అందుకు కారణం లీల నాన్న. 'ముకుందాన్ని గనుక చేసుకున్నావంటే నేను ఉరిపోసుకు చస్తాను', అన్నాడు కూతురుతో.

'మీకూ, నాన్నకూ వైరం ఈ జన్మకు సంబంధించినది కాదు. పోనీ లెండి. ప్రస్తుతానికి యిలాగే వుండిపోదాం' అంది లీల. ఎంతగా బతిమిలాడినా ఒప్పించటానికి ప్రయత్నం చేసినా.

లీల తండ్రిని ముకుందం యింప్రెస్ చేయలేకపోయాడు. ఫలితం... లీల 'వృద్ధ కన్య'గానే వుండిపోయింది. ముకుందం మటుకు ఆలస్యంగా పెళ్లి చేసుకోగలిగాడు. లీల తండ్రి పోయినప్పుడు ముకుందం, 'నీ జీవితం అంతా నాశనం చేశాడు, ముసిలాడు...' అన్నాడు.

'అలా ఒక్క నాటికే అనుకోను. మా నాన్న యెందుకలా చేశారని ప్రశ్నగూడా వేసుకోను. నా జీవితానికి యేం తక్కువ?' అంది లీల అతిధీమాగా.

అవును! స్వంత యిల్లు. నెలకు రెండు వేలు పైన వచ్చే జీతం. పిలిచినప్పుడు, పిలవనప్పుడు కూడా పలికే ప్రియుడు!

వివాహం చేసుకోలేకపోవడం, పిల్లల్ని కనలేకపోవడం తప్ప మరేం లోపం లేదు. అవి లోపాలని లీల అనుకోవడంలేదు.

లీల తండ్రి ప్రసక్తి వచ్చిందంటే చాలు, ముక్కుమీదే వుంటుంది కోపం ముకుందానికి. అయినా లీలను నొప్పించడం యిష్టంలేక అణచివేసుకుంటాడు. ఇంతకూ ఆమె తండ్రి అభ్యంతరం పెట్టకపోయినట్లయితే తనకు - లీలకు పుట్టిన కొడుకు యిప్పుడు టాక్సీలో ముందుకు పరుగుతీసు

కుంటూ పోయినవాడే అయేవాడు! అచ్చం తన పోలిక. అనుమానం కలిగేట్లు, అవ నమ్మకంగా, అబద్ధం అనిపించేట్లు- గడి చిపోయింది ఆ క్షణం... నాలుగయిదు క్షణాలూను.

ఇప్పుడు ఎక్కడని వెదకడం? అయినా ఎందుకు వెదకాలి? - లీల తండ్రి వల్ల నిజం అవవలసిన ఆ కాస్త సంఘటన అబద్ధపు లోతులలో కూరుకు పోయింది.

లీల పితృవాక్య పరిపాలన వల్ల దక్క కుండాపోయింది, ఆ పుత్రోత్సాహం - టాక్సీ ఆగిపోయింది. ముకుందం దిగాడు. చిల్లకోసరం ఎదురుచూడకుండా హుందాగా నడుచుకుంటూ ఫాన్సీ సెంటర్‌లోనికి నడి చాడు. కావలసిన షాంపు సీసా కొన్నాడు. లీల మెచ్చుకునే షాంపు కూడా కొన్నాడు. సర్, కొత్తరకం 'జాం' వచ్చింది. దీన్లో 'బి' విటమిన్ పుష్కలంగా వున్నదట. బ్రెడ్‌కు కొత్త రుచి కూడా వస్తుంది. ఇమ్మం టారా?' అనడిగాడు షావు కుర్రాడు.

అతన్ని కాదనడం యిష్టంలేక 'సరే' అన్నాడు. దూరాన అయిన అమ్మకందా ర్లను తానుకాకపోతే యింకెవరు ప్రోత్సహి స్తారు?

అతడు మూడు సీసాలు ఒక పాకె ట్‌గా తయారుచేసి ముకుందానికి అందిం చాడు. దాన్ని అలవోకగా అందుకుని ముకుందం రోడ్డు మీదకు వచ్చేసి లీల వుండే ఫ్లాట్స్‌వయపు నడక సాగించాడు.

డోర్ బెల్ నొక్కాడు.

అయిదు నిమిషాలు అయితేగాని తలుపు తెరుచుకోలేదు. లీల తడి తల టర్కీటవల్‌తో తుడుచుకుంటూంది. ఆమెవంటి మీద నుంచి మత్తెక్కించే సువా సనలు సునాయాసంగా ప్రయాణం చేస్తూ అతన్ని తాకుతున్నాయి.

'దబ్బునే వచ్చేశారే. మీ ఫోన్ వచ్చాక స్నానం చేయడం మొదలెట్టాను'-

ముకుందం చేతిలోని ప్యాకెట్ ఆమెకు అందించాడు. ఆమె దాన్ని టేబుల్‌మీద పెట్టేసి మాటల్లోకి దిగింది.

'ప్రయాణంలో బాగా అలిసిపోయాను' అన్నాడు ముకుందం.

'నడచివచ్చారు గదూ?' అంది లీల వెక్కిరింతగా.

'నెలకు యిరవయి రోజులు ప్రయా ణాలు వుంటే, అప్పుడు నీకూ తెలిసి వస్తుంది, వీటిలో వున్న యిబ్బంది యేమిటో-'

'పోనీలెండి. కష్టపడిపోయారని నేనూ ఒప్పుకుంటాను. రండి. భోజనం చేద్దాం-'

హాయిగా భోజనం చేసి విశ్రాంతి తీసు కున్నాడు ముకుందం.

అతనికి యేం కావాలో లీలకు బాగా తెలుసు. అతని అవసరాలు కనిపెట్టటం ద్వారా, తన మనసుకు ఊరట తెచ్చుకోవ డంలో ఆమెకు నైపుణ్యం యేర్పడింది - యిన్ని సంవత్సరాల అనుభవం తరువాత.

తెల్లవారాక, బెడ్ కాఫీ తీసుకుంటూ అన్నాడు ముకుందం, 'యిక యింటికి వెడతాను. వెందలాడే ఆఫీసుకు వెళ్లాలి; ఈరోజు'

'అలాగే స్నానంచేసి బ్రేక్‌ఫాస్ట్ తీసు కుని వెడుదురుగాని-'

అప్పటికే ఆమె స్నానంచేసి మంచులో తడిసిన మల్లెపువ్వులా తయారయివుంది.

ముకుందం ఆమెవంక ఆప్యాయంగా ఆత్మీయంగా చూచాడు.

'పదండి' అంది ఆమె.

బాత్‌రూంలో కాలకృత్యాలు ముగిం చుకుని వచ్చేసరికి, ఆమె డైనింగ్ టేబుల్ సిద్ధం చేసింది.

ఆమె దగ్గర సెలవు తీసుకుని టాక్సీలో కూర్చుంటూ, 'ముందు సెంట్రల్‌కు పోనీ, అక్కడ రెండు నిమిషాల పని. ఆ తర్వాత పూనమల్లి హైరోడ్' అన్నాడు. క్లాక్‌రూంలో పడవేసిన సరంజామా తీసు కుని యింటికి చేరుకునేసరికి ఎనిమిదిన్నర అయింది.

డోర్ బెల్ నొక్కవలసిన అవ సరం లేకుండా యింటి తలుపులు తెరిచే వున్నాయి. డ్రాయింగ్ రూంలోనే 'సరోజ' కూర్చుని వుంది. 'వచ్చారా' అంటూ లేచింది. అతన్ని చూడగలిగిన ఆనందం ముఖం అంతటా పులుముకుని.

'రైలు ఆలస్యంలేదని చెప్పారు. స్టేష న్‌కు ఫోన్‌చేస్తే. ఇంకా రాలేదేమా అని చూస్తున్నాను -' అంది ఆమె, తనతో పాటు లోపలకు వస్తూ. ఆమెను దగ్గ రకు తీసుకున్నాడు. ఆదుర్దా అంతా వ్యక్తంచేస్తూ సరోజ అతనిలో యిమిడి పోయి ముఖాన్ని ఎదురు రొమ్ముకు అనించి ముద్దుల్తో నింపేస్తోంది. ఆమె రాసుకున్న 'లిప్‌స్టిక్' అతని చొక్కాను పాడుచేస్తున్న విషయం కూడా గమనించకుండా. 'నిన్న సాయంత్రం మీ ఆఫీసు నుంచి టెలిఫోన్లో చెప్పారు - మీరు వచ్చేస్తున్నారన్న సంగతి. రాత్రంతా ఎక్కడున్నారు?' అనడిగింది. ఏం చెప్పాలో అర్థంకాక, తెలీక, బిక్క ముఖం వేసినట్లు కనబడకుండా గంభీర్యం పులుముకు నించున్నాడు ముకుందం.

అయినా అతను జవాబు చెప్పవలసిన అవసరం లేదు - యేమంటే ఆ జవాబు కోసరం ఎదురుచూడకుండానే సరోజ గబగబ మాట్లాడేస్తోంది.

'రైలుకు యేం ప్రమాదం జరగగూడ దని, మీ ప్రయాణం కులాసాగా జరగాలని, మీరు క్షేమంగా లాభంగా యింటికి రావా లనీ - రాత్రంతా నా మనసుకు వచ్చిన దేవుళ్లందరికీ మొక్కుకున్నాను. నా శ్రమ ఫలించింది. మీరు రానే వచ్చారు... రండి...ముందు కాఫీ తీసుకుందురుగాని -' అని అతన్ని డైనింగ్ హాల్ వయిపు నెట్టుకుంటూ వెళ్లింది సరోజ. ○

